www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 250 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 29 శనివారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 250 | Rangareddy | Editor : Yela.Purushotham | 29 Saturday ,November 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## జిల్లాను అమ్మకానికి పెట్టినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారం

### ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం



- జీహెచ్‌ఎంసీలో విలీనం చేసి ప్రజలపై భారం మోపొద్దు
- రంగారెడ్డి జిల్లా ఉనికిని, హక్కులు కాపాడేందుకు పోరాడుతాం
- అన్ని పార్టీల మద్దతుతో కలిసి బలమైన పోరాటం చేస్తాం
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే

**మంచిరెడ్డి కిషన్ రెడ్డి ధ్వజం**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) :** జీహెచ్ఎంసీలో శివారు మున్సిపాలిటీల విలీనంతో జిల్లా ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాను అమ్మకానికి పెట్టినట్టు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా శివారు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయంపై ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. శనివారం తుర్కయంజాల్ మునిసిపాలిటీ రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో జిల్లాను అభివృద్ధి దిశ నుంచి భ్రమింపజేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో రంగారెడ్డి జిల్లా వేగంగా ఎదుగుదల సాధించగా, ఇప్పుడు అదే జిల్లాను అమ్మకానికి పెట్టినట్టుగా అధికార పార్టీ వ్యవహరిస్తోందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఐటీ, పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు అనేక పెద్ద కంపెనీలు జిల్లాకు రావడం, ఉపాధి అవకాశాలు పెరగడం ప్రజలు స్వయంగా చూశారని గుర్తుచేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ పేరుతో ఫోర్ బ్రదర్స్ కు ప్రాధాన్యం ఇస్తూ, కోట్లు రూపాయల రియల్ ఎస్టేట్ లాభాలను కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకు ముఖ్యత్వం ఇవ్వడం ఆందోళన కలిగించే విషయమని ఆయన అన్నారు. దేశంలోనే అత్యధిక జిడిపి కలిగిన రంగారెడ్డి జిల్లాను క్షీణత వైపు నడిపే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వ్యాఖ్యానించారు. శివారు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తే స్థానిక ప్రజలకు భారీ పన్నుల భారం పెరగడంతో పాటు, వారి స్వయం పాలన, స్థానిక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. జిల్లా అభివృద్ధి కోసం కేసీఆర్ పెద్ద కంపెనీలను తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఫోర్త్ సిటీ పేరుతో భారీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు ప్రోత్సాహం ఇచ్చి స్వీయ లాభం కోసం పనిచేస్తున్నారని అన్నారు. దేశంలోనే అత్యధిక డిజిపి కలిగిన రంగారెడ్డి జిల్లాపై రేవంత్ రెడ్డి చూపు పడిందన్నారు. జిల్లాలోని శివారు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసి ప్రజలపై భారీ పన్నుల భారాన్ని మోపే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జిల్లా ఉనికిని తగ్గించాలన్నా ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. జిల్లా ఉనికినీ, హక్కులు కాపాడేందుకు ఎంతదూరమైన వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జీహెచ్ఎంసీలో విలీనం పూర్తిగా అన్యాయమని, దీనికి వ్యతిరేకంగా మిగతా పార్టీల మద్దతుతో కలిసి బలమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, తుర్కయంజాల్ సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, సీనియర్ నాయకులు, డైరెక్టర్ జక్క రాంరెడ్డి, డైరెక్టర్ కొంద్రు స్వప్న శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, రమావత్ కళ్యాణ్ నాయక్, మల్లేశ్, సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, ఏనుగు ఆనంద్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు పాశం దామోదర్, మాడుగుల వెంకటేష్, జోర్క రాము, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే కృషి

- జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్
- పట్నంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) :** అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ... వెనుకబడిన ప్రాంతాల హక్కుల కోసం, మహిళలకు విద్యా, అవకాశాల కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఎనలేని కృషి చేశారని వివరించారు. సమాజంలో కులవివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు,బలహీన వర్గాల హక్కులు, మహిళలకు చదువుకునే అవకాశం కల్పించిన గొప్ప సామాజిక మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, పి.జగన్, కిషన్, సీనియర్ నాయకుడు వెంకటేష్, ముసలయ్య, మండల కమిటీ సభ్యులు ఏర్పుల వీరేశం, గణేష్, నర్సింహా, రమేష్, గిరి, ప్రభాకర్, విజయ్, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ కి నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాల వేణుగోపాల్



**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థి గుండాల వేణుగోపాల్ వారితో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులతో కలిసి వీర్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చినందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ వేసిన బుయ్యని వీరేందర్ గౌడ్

**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం** నందిగామ మండలంలోని వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని వీరేందర్ గౌడ్, నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం నాడు వెంకమ్మగూడ గ్రామానికి చెందిన బుయ్యని వీరేందర్ గౌడ్ పాటు 8 మంది వార్డు సభ్యులతో కలిసి నామినేషన్ సెంటర్ వీర్లపల్లి గ్రామంలో ఆయన తొలి సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. . వీరేందర్ గౌడ్ వెంబడే గ్రామస్తులు గ్రామ పెద్దలు ఉన్నారు.





## బీసీలను అన్ని పార్టీలు మోసం చేసాయి : బీసీ రమణ



**సైదాబాద్ నవంబర్ 28 (నగరనిజం):** తెలంగాణ రాష్ట్రం లో 42 %రిజర్వేషన్లు కల్పించకుండా.. గ్రామపంచాయతీ ఎన్నికలకు వెళ్తున్న ప్రభుత్వం,అన్ని పార్టీలు మోసం చేశాయని జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు బీసీ రమణ అన్నారు.హైదరాబాద్ సైదాబాద్ లో ఏర్పాటు చేసిన జాతీయ బీసీ చైతన్య సమితి గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంకు జాతీయ అధ్యక్షులు బీసీ రమణ, సంఘం ముఖ్యనేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా కావేటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గా పున్నోజు రామకృష్ణ చారి, కోశాధికారి తన్నీరు గంగయ్యాలకు నియామక పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వంకు ,బీసీ సంఘాలకు మద్దతు ఇచ్చి, రిజర్వేషన్లను కోర్ట్ లలో కేసులతో అడ్డుకుని తీవ్ర నిరాశను మిగిల్చిందని, ఇవ్వాళ 46 జీవో తో 50% రిజర్వేషన్ మించొద్దని,పంచాయతీ ఎన్నికలలో బీసీలకు మొండి చెయ్యి ఇచ్చిందని, బీసీ సమాజం దీన్ని గమనించి జాతీయ బీసీ చైతన్య సమితి తో కలిసి రావాలని కోరారు.ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని బీసీ సమాజం,యువత త్రిప్పి కొట్టి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ సత్తా చాటాలని అన్నారు.తన నియామకానికి సహకరించిన జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ కార్యవర్గానికి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష ,కార్యదర్శులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కావేటి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు గిరి యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు అల్లి శ్రవణ్ కుమార్, జయ్ రాజ్ యాదవ్, బి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దతూప్ర సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన బీజేపీ నేత చిటికెల పద్మమ్మ






- **సిట్టింగ్ సర్పంచ్ వెంకటయ్యతో కలిసి నామినేషన్ దాఖలు చేసిన చిటికెల పద్మ**
- **రేపు అట్టహాసంగా మరో సెట్ నామినేషన్ దాఖలు చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న పద్మ**

**రాజేంద్రనగర్,నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామ సర్పంచ్ స్థానానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు చిటికెల పద్మ వెంకటయ్య నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ పదవిని ఈసారి బీసీ మహిళకు కేటాయించడంతో ప్రస్తుత సిట్టింగ్ సర్పంచ్, శంషాబాద్ మండల్ బీజేపీ మాజీ అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య సతీమణి చిటికెల పద్మ శుక్రవారం నాడు సాదాసీదాగా తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. పద్మ నామినేషన్ కార్యక్రమానికి గ్రామానికి చెందిన మహిళలు భారీగా తరలివచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ఆ పార్టీ శంషాబాద్ మండల్ మాజీ అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ప్రస్తుతం సిట్టింగ్ సర్పంచ్ గా కొనసాగుతున్నారు. అయితే ప్రస్తుతం సర్పంచ్ పదవిని బీసీ మహిళలకు రిజర్వ్ చేయడంతో చిటికెల వెంకటయ్య తన సతీమణి చిటికెల పద్మను సర్పంచ్ పదవికి బరిలో దింపారు. శనివారం నామినేషన్ల దాఖలకు చివరి తేదీ కావడంతో శుక్రవారం నాడు ఆమె తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సిట్టింగ్ సర్పంచ్ అయిన తన భర్త చిటికెల వెంకటయ్యతో కలిసి పెద్దతూప్ర గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ 5 లో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. మరోవైపు శనివారం చివరి రోజున మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు చిటికెల పద్మమ్మ వెంకటయ్య వెల్లడించారు. గడిచిన ఏళ్లుగా సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం తాను అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చిటికెల వెంకటయ్య గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం చేసిన కృషిని దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎన్నికల్లో తన సతీమణి చిటికెల పద్మను సర్పంచ్ గా గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## పెద్ద షాపూర్ సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన దేవులపల్లి సునీత

- **బీఆర్ఎస్ నేతలతో కలిసి సాదాసీదాగా నామినేషన్ వేసిన గులాబీ నేత దేవులపల్లి సునీత**
- **సునీతకు తోడుగా వచ్చిన భర్త గులాబీ నేత దేవులపల్లి సత్యనారాయణ గౌడ్**





రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి కోసం గులాబీ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ సతీమణి దేవులపల్లి సునీత శుక్రవారం నాడు సాదాసీదాగా నామినేషన్ వేశారు. భర్త సత్యనారాయణ గౌడ్ సారధ్యంలో కుటుంబ సభ్యులతోపాటు గులాబీ నేతలతో కలిసి ఆమె పెద్ద షాపూర్ లోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తన తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారు అయిన పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ తన సతీమణి చెక్కల స్పందన చేత నామినేషన్ దాఖలు చేయించారు. దీంతో గులాబీ పార్టీ మద్దతు దారులుగా సర్పంచ్ పదవి కోసం ఇద్దరు నామినేషన్ దాఖలు చేసినట్లు అయింది. శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ స్థానం ఈసారి బీసీ మహిళలకు కేటాయించారు. సర్పంచ్ పదవి మహిళలకు రిజర్వ్ కావడంతో గ్రామానికి చెందిన మాజీ మాజీ సర్పంచులు చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ ఇద్దరు కూడా సర్పంచ్ పదవి కోసం తమ సతీమణులను రంగంలోకి దింపారు. ఇప్పటికే గులాబీ పార్టీకి చెందిన చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ సర్పంచ్ పదవి కోసం తొలి సెట్ నామినేషన్ దాఖలు చేయగా తాజాగా అదే పార్టీ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ సైతం తన సతీమణి దేవులపల్లి సునీత చేత శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేయించారు. కాగా శనివారం నాడు నామినేషన్లు దాఖలకు చివరి రోజు కావడంతో మంది మార్బలంతో వచ్చి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేయడానికి అటు చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, ఇటు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ వ్యూహాలు రచిస్తున్నారు. సునీత వెంట నామినేషన్ కార్యక్రమంలో గులాబీ పార్టీ నేతలు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, మహమ్మద్ గౌస్ పాషా, బోద్ధం కపిల్ దేవ్, కుక్కల నరసింహ, జిల్లా శ్రీనివాస్, కర్రె శ్రీనివాస్, దేవులపల్లి నరసింహ, దేవులపల్లి కార్తీక్,దేవులపల్లి ధనుంజయ్, కిషోర్, శ్రీధర్ బాబు, బోద్ధం స్వప్న, నానం సత్తయ్య, నాగం గిరి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) :** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కావాలి నర్సింహ అన్నారు. వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు సామాజిక ఉద్యమకారులు మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహ మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు, మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కావలి సురేష్, మండల మాజీ కార్యదర్శి ములుగు నర్సింహ, మండల నాయకులు జెంగిలి నర్సింహ, ఎల్లయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన గొల్లపల్లి అశోక్



స్థానిక ఎన్నికల హడావుడి నందిగామ మండలంలో ఊపందుకుంది. శుక్రవారం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన గొల్లపల్లి అశోక్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గొల్లపల్లి అశోక్, వీర్రపల్లి గ్రామంలో సెంటర్లో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గొల్లపల్లి అశోక్ నామినేషన్‌తో వెంకమ్మగూడ గ్రామంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఇప్పటివరకు ఈ గ్రామం నుంచి మొత్తం నలుగురు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నలుగురిలో తుది పోటీలో ఎవరెవరు నిలుస్తారనేది నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత త్వరలో తేలనుంది.

## ఆపదలో ఉన్న వారికి సత్వర న్యాయం జరిగేలాప్రతి ఒక్క లాయర్ చూడాలి

- **ప్రముఖ న్యాయవాది సావల్ల సత్యనారాయణ**



**హైస్దేరాబాద్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ ):** ప్రముఖ న్యాయవాది సావల్ల సత్యనారా యణ జన్మదిన వేడుకలు నేడు ఘనంగా జరిగాయి. ప్రముఖ సంఘ సేవకుడు కాశమొల్ల కృష్ణ ఆధ్వర్యంలో జేరిగిన ఈ వేడుకల్లో అతని స్నేహితులు జనార్ధన్, నర్సింగ్ రావు, రాజు, కేశవ్, జగన్, యాదగిరి, నర్సింగ్, శ్రీనాథ్, తదితరులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సత్వర న్యాయం జరిగేలా చూడాలని తన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్క లాయార్ ఈగురుతుర బాద్యతను గుర్తించినట్లయితే బాదితులకు తత్వర న్యాయం అందగలదన్న ఆశ బావం వ్యక్తం చేసారు.

# స్థానిక సంస్థలలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- **డాక్టర్ పిడమర్తి రవి**



**ఉస్మానియా విశ్వవిద్యాలయం నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి కార్యక్రమం బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాభిషేకం చేసిన అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడమర్తి రవి మాట్లాడుతూ... రాష్ట్ర జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం స్థానాలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీలకు 20 శాతం ఎస్టీలకు 12 శాతం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీలకు విద్యనందించిన మహెూన్నతమైన వ్యక్తి, మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే గారు అని ఆయన స్ఫూర్తితో తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం నడుస్తుంది కాబట్టి బీసీ జాతులకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ముందుకు తీసుకువచ్చి ఈ సమాజానికి అందించిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 6న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం మీద హెలికాప్టర్ తో పుష్పాభిషేకం కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ వేల సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ , జనరల్ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు గడ్డం శ్రీరామ్,ఎంఎస్ ఎఫ్ నాయకులు ఎల్ నాగరాజు,బిఎస్ ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, రాష్ట్ర నాయకులు ఆరె కంటి శ్రీకాంత్, కన్నా దయాకర్, ప్రదీప్ గౌడ్, దామోదర్, ప్రకాష్ , శివ శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం





**ఎల్బీనగర్ నవంబర్ 28 (నగర నిజం)** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ప్రతినెల నిర్వహిస్తున్న స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా నవంబర్ నెలలో ఫిట్ ఇండియా టీం తో ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కు ఉచిత నేత్ర దంత వైద్య పరీక్షలు, గోపిలత దంత వైద్యశాల బీఎన్ ఆప్టికల్స్ నుండి విచ్చేసిన వైద్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఏ గంగాధర్, డాక్టర్ ఏ లక్ష్మి పద్మజా, డాక్టర్ ఏ శివాని, డాక్టర్ బి ఆనంద్, డాక్టర్ ఏ లక్ష్మణ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అమూల్యమైన సలహాలు సూచనలతో పాటుగా ఉచిత ఔషధాలను పంపిణీ చేశారు. ఎంతో ఉత్సాహభరితంగా సాగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో ఏజీఎం సతీష్. ఆర్ ఐ రవీంద్రారెడ్డి. కోఆర్డినేటర్ పుల్లారావు. ఎల్బీనగర్ ప్రిన్సిపల్ శ్రీమతి ఉమా, శ్రీమతి రాధిక. కో ఐపీఎల్ ఇంచార్జ్ నాగరాజు. డీన్లు వెంకట్, అంజయ్య. ఎండి ఆనంద్. ఐ పి ఎల్ ఇంచార్జ్ శ్రీధర్, సి బ్యాచ్ ఇన్చార్జిలు ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ భూముల కబ్జాదారులపై చర్యలు తీసుకోరా...?





- అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తొండుపల్లి వాసుల ఆగ్రహం
- ఎమ్మార్వో రాక కోసం రోజంతా వేచి చూసిన గ్రామస్తులు
- అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ప్రకటన

**రాజేంద్రనగర్,నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీలో ఖాళీగా ఉన్న ఇందిరమ్మ ప్లాట్లను కబ్జా చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అని తొండుపల్లి వాసులు ప్రశ్నించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోతే ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు ప్రకటించారు. మరోవైపు కబ్జా వ్యవహారంపై విచారణ జరపడానికి రెవెన్యూ అధికారులు ఇందిరమ్మ కాలనీకి వస్తామని చెప్పడంతో అధికారుల రాక కోసం రోజంతా ఎదురుచూసిన ఫిర్యాదుదారులు.... తీరా అధికారులు రాకపోవడంతో ఉసూరు మంటూ ఇంటి దారి పట్టారు. తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్మ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నేత కొత్తూరు రమేష్ మాదిగ, సుధాకర్ తదితర నేతలు రెవెన్యూ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. 2007- 8 మధ్యకాలంలో శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ వద్ద సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు నివేషణ స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని వారు వివరించారు. ఈ మేరకు 145 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ పట్టాలు పంపిణీ చేయగా మరో 25 ప్లాట్ల వరకు మిగిలి ఉన్నాయని, వాటిని ఎవరికీ పంపిణీ చేయలేదని వివరించారు. అయితే కొందరు స్థానిక వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి ఖాళీగా ఉన్న ఇందిరమ్మ ప్లాట్లను దర్జాగా కబ్జా చేసి ఇళ్ల నిర్మాణం చేస్తున్నారని తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్మ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నేత కొత్తూరు రమేష్ మాదిగ ఆరోపించారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు పట్టా సర్టిఫికెట్ పొందిన లబ్ధిదారులు చనిపోతే కొందరు అక్రమార్కులు తప్పుడు పత్రాలు సృష్టించి వారి ప్లాటును సైతం ఇతరులకు విక్రయించారని వారు ఆరోపించారు. భూముల ధరలకు రెక్కలు రావడంతో భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారని, ఇందిరమ్మ కాలనీలో ఖాళీగా ఉన్న ఇందిరమ్మ ప్లాట్లను రాత్రికి రాత్రి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంపై రెండు రోజుల క్రితం శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్మ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నేత కొత్తూరు రమేష్ మాదిగ వివరించారు. అయితే ఈ వ్యవహారం పై విచారణ జరపడానికి శుక్రవారం నాడు ఇందిరమ్మ కాలనీని సందర్శిస్తానని ఎమ్మార్వో రవీందర్ దత్ తమకు హామీ ఇచ్చారని, ఈ నేపథ్యంలో ఎమ్మార్వో కోసం తాము రోజంతా వేచి చూసినప్పటికీ రెవెన్యూ అధికారులు రాలేదని వారు వాపోయారు. అధికారులు తక్షణమే స్పందించి ఇందిరమ్మ కాలనీలో ఖాళీగా ఉన్న ఇందిరమ్మ ప్లాట్లను (ప్రభుత్వ భూమిని) ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోతే ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ని కలిసి ఫిర్యాదు చేస్తామని తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్మ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నేత కొత్తూరు రమేష్ మాదిగ ప్రకటించారు.





## ముచ్చింతల్ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన బీజేపీ నేత కత్తుల సుభాష్

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నేత చంద్రయ్య



**రాజేంద్రనగర్,నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ సర్పంచ్ పదవి కోసం ఆ పార్టీ సీనియర్ నేత దళిత యువకుడు కత్తుల సుభాష్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు మరో ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉండడంతో శుక్రవారం నాడు ఆయన తన తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత చంద్రయ్య ఆధ్వర్యంలో పెద్దతూప్ర లోని క్లస్టర్ 5 కేంద్రంలో కత్తుల సుభాష్ ఈ మేరకు నామినేషన్ దాఖలు చేశారు. ముచ్చింతల్ సర్పంచ్ స్థానాన్ని ఈసారి ఎస్సీలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీకి చెందిన సీనియర్ నేత, దళిత నాయకుడైన కత్తుల సుభాష్ సర్పంచ్ స్థానానికి బరిలో దిగారు. తొలి సెట్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, శనివారం నాడు భారీ ర్యాలీగా వచ్చి మరో లామినేషన్ దాఖలు చేసునున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత చంద్రయ్య తో పాటు సర్పంచ్ అభ్యర్థి కత్తుల సుభాష్ ప్రకటించారు. శనివారం నాటి నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సకల శుభాలు కలుగాలి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను ఆశీర్వదించిన దేవనాథ జీయర్ స్వామి**



**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం** సకల శుభాలు కలుగాలని దేవనాథ జీయర్ స్వామి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ను ఆశీర్వదించారు. కొత్తూరు పట్టణంలో ఆధ్యాత్మిక కార్యక్రమానికి విచ్చేసిన జీయర్ స్వామి పలువురు భక్తులను ఆశీర్వదించారు. అన్ని వర్గాల ప్రజలు ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలని, ప్రేమ ఇష్టదైవాన్ని నిత్యం పూజించాలని ఈ సందర్భంగా సూచించారు. సనాతన హిందూ ధర్మాలను పాటించవలసిన బాధ్యత మనందరిపై ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ , స్థానికులు పాల్గొన్నారు.



## పూర్వ ప్రాథమిక విద్య శిక్షణా తరగతులను పరిశీలించిన రాష్ట్ర పరిశీలన బృందం





- జగదీశ్వర్ ఏఎంఓ షర్ఫొద్దీన్

**నాగర్ కర్నూల్ నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** రాష్ట్ర పరిశీలన బృందం పర్యవేక్షణలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో తిమ్మాజీపేట మండలం చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ బోధనా తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలను సందర్శించి లిప్ కార్యక్రమం పై పదవ తరగతి విద్యార్థుల తరగతులపై రాష్ట్ర పరిశీలకులు జగదీశ్వర్ పర్యవేక్షణ చేసి పలుసూచనలు చేశారు.అదేవిధంగా బిజినాపల్లిలో సంత బజార్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్నటువంటి మిడ్లైన్ పరీక్షను పరిశీలించి పలు సూచనలు చేశారు. మధ్యాహ్న సమయంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ లో జరుగుతున్నటువంటి ఐదు రోజుల పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ శిబిరం ని రాష్ట్ర పరిశీలన బృందం సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పరిశీలకులు జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా ప్రవేశపెట్టినటువంటి పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలు వాటి అభివృద్ధి శిక్షణలో మీరు నేర్చుకున్నటువంటి కార్యక్రమాలను తూచా తప్పకుండా పాఠశాలలో ప్రవేశపెట్టి విద్యార్థుల అభివృద్ధిలో తోడ్పడాలని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులుగా మీరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సరిపద్దీన్ జిల్లా రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీనరసింహారావు రాజేందర్ రెడ్డి కృష్ణ ప్రసాదులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా తోట అనిత మహేందర్ నామినేషన్

**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం** నందిగామ మండలంలోని రంగాపూర్ బూత్ లో రంగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తోట అనిత మహేందర్ నామినేషన్ వేశారు. ఆయనే వెంబడే మాజీ ఉపసర్పంచ్ జింకల సుజాత చంద్రశేఖర్, మాజీ వార్డ్ నెంబర్ కల్వకోల్ శేఖర్ గౌడ్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.



## నాగర్ కర్నూల్ లో మీడియా సెంటర్ ప్రారంబించిన కలెక్టర్ బడావత్ సంతోష్





**నాగర్ కర్నూలు నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టండని పేర్కొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి జీ-1 కార్యాలయంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సెంటర్ ను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ.. రోజువారి దినపత్రికలతో పాటు టివిలో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ ను పర్యవేక్షించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.అనంతరం హెల్ప్లైన్ డేస్ సెంటర్ ను ప్రారంభించారు.08540 230201 నెంబర్ అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఎవరైనా ఫిర్యాదులు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.హెల్ప్ లైన్ సెంటర్లు సిబ్బంది 24 గంటలు ఉంటూ ఫిర్యాదులను స్వీకరించిన నమోదు చేసి, వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, రాము, శివ, వెంకటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వందనం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు

- భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి నామినేషన్ దాఖలు
- వందనం లో ఆవుల నాగేశ్వరావు గెలుపు నల్లేరుపై నడకే





**ఖమ్మం:( నగర నిజం బ్యూరో) నవంబర్ 28,** ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల నాగేశ్వరావు నిన్న నామినేషన్ దాఖలు చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా ( న్యూస్ 6) ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో వెల్లి నామినేషన్ ధాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆవుల నాగేశ్వరరావు మాట్లాడుతూ వందనం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఆవుల నాగేశ్వరావు గతంలో వందనం గ్రామ సర్పంచిగా పనిచేసిన అనుభవం సైతం ఉన్నది. మరోసారి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరారు. వందనం గ్రామ ప్రజలు మరోసారి ఆవుల నాగేశ్వరరావుకే సర్పంచ్ పీఠం గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలోసిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల మంగయ్య షేక్ జహూర్ పొన్నం చిన్న శంకర్ రావు పొన్నం చిన్న శంకర్ రావు మిట్టపల్లి కొండల్ రావు నాసర్ మీయా కొండా దుర్గా శంకర్ లకావత్ సత్య నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు నిరాకరించిన తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్ నవంబర్ 28 (నగరని జం న్యూస్ )**రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని స్పష్టం చేసింది.పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరాలను వ్యక్తం చే స్తూ వెనుకబడిన కులసంఘాలు గురువారం హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికలపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. అత్యంత వెనుకబడిన వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. బీసీల్లో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈ పిటిషన్‌పై ఇవాళ హైకోర్టు విచారణ చేపట్టింది. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తెలిపింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాలు చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# స్వేచ్ఛగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి

- ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు.
- ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎస్పీ
- ఎన్నికల విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి
- ఎస్పీ జిల్లా స్నేహ మెహ్రా




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం:** జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శుక్రవారం నాడు జిల్లాలోని పోలీస్ అధికారులతో ఎన్నికల భద్రతపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మూడు దశల్లో జరగనున్న ఎన్నికల ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు మరియు బందోబస్తుపై అధికారులకు ఆమె స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా 582 గ్రామాలలోని 608 పోలింగ్ లొకేషన్ లలో ఉన్న 4956 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికలు జరుగుతాయి అని, ఈ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున,నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, డబ్బు రవాణా జరిగే ఆస్కారం ఉన్నందున తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్.ఎస్.టి మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ లొకేషన్లను ముందుగానే గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించాలని, నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. జిల్లాలో శాంతికి విఘాతం కలిగించే పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, ఎలక్షన్ సస్పెక్ట్స్ మరియు అనుమానితులను గుర్తించి వారిని ముందుగానే బైండోవర్ చేయాలని ఆదేశించారు. అలాగే, గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తుల నుండి వెంటనే ఆయుధాలను డిపాజిట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ పరిధిలోని ప్రతి పోలింగ్ లొకేషన్‌ను స్వయంగా సందర్శించి భద్రతా పరమైన లోపాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ సిబ్బందితో మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో పోలీస్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించడమే పోలీస్ శాఖ అంతిమ లక్ష్యమని ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిటిసి డిఎస్పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డిఎస్పి ఎన్.యాదయ్య, పరిగి డిఎస్పి శ్రీనివాస్,జిల్లా లోని పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆధార్‌కార్డుతో బర్త్ సర్టిఫికేట్స్ జారీని రద్దు చేసిన మహారాష్ట్ర, యూపీ సర్కార్లు



**న్యూఢిల్లీ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ ):** ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర సర్కార్లు కీలక నిర్ణయం తీసుకున్నా యి. బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ప్రూఫ్‌గా ఆమోదించబోమని ఆ రాష్ట్రాలు పేర్కొన్నాయి. ఆధార్ కార్డుకు బర్త్ సర్టిఫికేట్‌ను జోడించడం లేదని, దాన్ని జన్మ ధ్రువీకరణ పత్రంగా భావించడం లేదని యూపీ ప్లానింగ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆధార్ కార్డును జనన ధ్రువీకరణ పత్రంగా లేదా, డేట్ ఆఫ్ బర్త్‌కు ప్రూఫ్‌గా ఆమోదించడం లేదని ప్లానింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ అమిత్ సింగ్ బన్సాల్ తెలిపారు. మహారాష్ట్ర సర్కారు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. బర్త్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ఆధార్ కార్డును ఓ డాక్యుమెంట్‌గా ఆమోదించబోమని ప్రభుత్వం చెప్పింది. జనన, మరణ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం 2023 తర్వాత ఆధార్ కార్డు ఆధారంగా నమోదు అయిన బర్త్ సర్టిఫికేట్లను రద్దు చేయనున్నట్లు మహారాష్ట్ర సర్కారు వెల్లడించింది. అక్రమంగా జరుగుతున్న నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీని అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఆధార్ కార్డులతో అనుమానాస్పద రీతిలో జారీ చేసిన అన్ని సర్టిఫికేట్లను రద్దు చేస్తున్నట్లు మహారాష్ట్ర రెవన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. ఇప్పటి వరకు నకిలీ జనన పత్రాలు జారీ చేసిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## తీగాపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా గొంగళ్ల హరినాథ్ రెడ్డి



**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ బూత్ లో తీగాపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా గొంగల్లా హరినాథ్ రెడ్డి నామినేషన్ వేశారు.సర్పంచ్ అభ్యర్థి వెంట మాజీ జెడ్పిటిసి చిర్ర మల్లయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టింది

- రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించింది.
- బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు.
- హుజురాబాద్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మా వాళ్లందరినీ గెలిపించుకుంటాం.
- నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతా. - ఈటల రాజేందర్.



కమలాపూర్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీ కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టిందని,రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండి చేయి చూపించిబీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారని పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విమర్శించారు. హుజురాబాద్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మా వాళ్లందరినీ గెలిపించుకుంటాం. నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతా నన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో తన నివాసంలో గ్రామపంచాయితీలకు పోటీ చేసే అభ్యర్థులు, నాయకులతో ఆయన సమావేశ మయినారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రకరకాల డ్రామాలాడి మొండి చేయి చూపించారు. ఎన్నికలు వస్తాయని తెలిసినా సరైనా ఏర్పాట్లు లేవు. సర్వర్లు పని చేయడం లేదని కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. కొన్ని జిల్లాల్లో 17% మరికొన్ని జిల్లాల్లో 21% మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు దక్కాయి. రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత బీసీల కళ్లలో మట్టికొట్టారు. బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో గతంలో పనిచేసిన సర్పంచులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వచ్చిన డబ్బులు కూడా ఖర్చు చేయకుండా చేశారు. మళ్ళీ పోటీ చేయాలంటే భయపడుతున్నారు. రేపు నామినేషన్ చివరి రోజు.. కానీ చాలా ఊర్ల లో బతిలాడి నామినేషన్ వేయించాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు గుణపాఠం తెచ్చుకొని స్థానిక సంస్థలను బ్రతికించాలి. హుజురాబాద్‌లో 107 గ్రామపంచాయితీలున్నాయి. మొదటి విడతలో కమలాపూర్ మండలంలో ఎన్నికలు జరుతున్నాయి. 25 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో అన్ని ఎన్నికల్లో అన్ని పదవులు మేమే గెలుచుకుంటూ వస్తున్నాం. వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ గెలవకుండా MLA గెలవడం అంత సులభం కాదు. గ్రామాలలో నేరుగా సంబంధం వారికే ఉంటుంది. ఇవి అతి కీలకమైన ఎన్నికలు. 25 ఏళ్లుగా ప్రజలతో సంబంధం ఉన్న వానిగా పోటీ చేసేవారికి అండగా ఉండి గెలిపిస్తానని మాట ఇచ్చాను. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి కూడా గెలిపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రేపు కమలాపూర్ లో నామినేషన్లు చివరి రోజు. నామినేషన్ల విత్ డ్రా పూర్తి అయ్యాక గ్రామాలలో ప్రజలకు అప్పీలు చేసుకుని మా వారిని గెలిపించండి.. మీ ఆశీర్వాదంతో మళ్లీ మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని నేనే స్వయంగా కోరతాను. ఇన్నాళ్లు నా గెలుపులో కీలక పాత్ర పోషించిన వారిని గెలిపించుకోవడం నా బాధ్యత. హుజురాబాద్ ప్రజానీకానికి నేను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను నోట్లో నాలుకలా ఉండి, మీ మధ్యలో ఉండి, మీకు సేవ చేసే అభ్యర్థులను గెలిపించండి. మీరు మెచ్చిన, నచ్చిన అభ్యర్థులను మాత్రమే సాధ్యమైనంత మేరకు ఎంపిక చేస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ రెండే. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవు, కేంద్రం నిధులు మాత్రమే వస్తున్నాయి. చౌరస్తాలో బల్బులు వెలగాలన్నా, సిమెంట్ రోడ్లు వేయాలన్నా, మోరీలు కట్టాలన్నా, అంగన్వాడీ బిల్డింగ్ కట్టాలన్నా, గ్రామపంచాయితీ సిబ్బంది జీతాలు రావాలన్నా కేంద్రం నిధులు మాత్రమే దిక్కు. బీజేపీకి ఓటు వేస్తే ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకొని వస్తానన్నారు.

## టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు మన శరీరంలో కనిపించే లక్షణాలు


- పాటించాల్సిన జాగ్రత్తలు

**హైదరాబాద్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ )**ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. కోవిడ్ అనంతరం హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఇలా ఎందుకు జరుగుతోంది అన్న విషయంపై ఇప్పటికీ చాలా వరకు స్పష్టత లేదు, కానీ గుండె జబ్బుల మరణాలు అందరినీ కలవర పెడుతున్నాయి. చాలా మందికి గుండె జబ్బులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే గుండె జబ్బులతోపాటు ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ కూడా వస్తోంది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా టైప్ 2 డయాబెటిస్ బాధితుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. అందుకనే భారత్‌ను ప్రస్తుతం డయాబెటిస్‌కు ప్రపంచ రాజధానిగా చెబుతున్నారు. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి.

### డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు..

టైప్ 2 డయాబెటిస్ ప్రస్తుతం చాలా మందికి వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యవస్తమైన జీవనశైలిని ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. సరైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండకపోవడం, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోకపోవడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, ఆలస్యంగా నిద్రించడం, నిద్ర సరిగ్గా పోకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చిన తరువాత బాధ పడడం కన్నా రాక ముందే దాన్ని నివారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నప్పుడే మన శరీరం మనకు పలు లక్షణాలను సంకేతాలను తెలియజేస్తుంది. టైప్ 2 డయాబెటిస్ రావడానికి ముందే మనకు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గమనించడం ద్వారా ముందుగానే జాగ్రత్త పడితే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

### లక్షణాలు..



టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు బరువు సడెన్‌గా తగ్గుతారు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. లేదా ఎంత కాలం ఉన్నా అవి అసలు మానవు. తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చిన్న పని చేసినా సులభంగా అలసిపోతారు. విపరీతమైన దాహం ఉంటుంది. తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్రకు ఆటంకం కలుగుతుంది. అలాగే అతిగా ఆకలి ఉంటుంది. చర్మం దురదలు పెట్టి దద్దుర్లు వస్తాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ బారిన పడతారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇలా ఆయా లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను కలిసి షుగర్ టెస్టులు చేయించుకోవాలి. షుగర్ పెరిగినట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో టైప్ 2 డయాబెటిస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు.

### పాటించాల్సిన జాగ్రత్తలు

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. దీంతో వ్యాధి త్వరగా తగ్గే అవకాశాలు ఉంటాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. సాధారణంగా ఏ డయాబెటిస్ ఉన్నవారికి అయినా సరే ఉదయం భోజనం చేయకముందు షుగర్ లెవల్స్ 80 నుంచి 110 మధ్య ఉండాలి. అదే ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత అయితే షుగర్ లెవల్స్ 110 నుంచి 150 మధ్య ఉండాలి. అంతకు మించితే దాన్ని డయాబెటిస్ అంటారు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ వ్యాయామం చేయాలి.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE